క్లుప్తంగా

అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆనంద్‌రెడ్డి

మఠంపల్లి : అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై మంగళవారం మండలంలోని రఘునాథపాలెంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం బీట్ పరిధిలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఆనంద్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలోని జంతువులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం.ప్రదీప్‌రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రసూమియా, ఫారెస్ట్ గార్డులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బహూకరణ



ఫ్రీజర్ అందజేస్తున్న దాతలు, ఎంపీడీఓ

కోదాడరూరల్ : మండలంలోని కాపుగల్లుకు చెందిన బాడిశ యలమంద, సాయమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు ఫ్రీజర్‌ను మంగళవారం ఆ గ్రామ పంచాయతీకి అందజేశారు. ఎంపీడీఓ వి.రాంచందర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న, బాడిశ పెద్ద నరసింహారావు, చిన్న నరసింహరావు, వెంకన్న, లక్ష్మీనరసింహ, ఆదిలక్ష్మి, కార్యదర్శి వెంకటనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసా కిట్లు అందజేత



నాసా కిట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కల్పించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు నాసా కిట్లు అందజేసి మాట్లాడారు. ప్రతి ఏడాది నాసా నిర్వహించే పోటీ పరీక్షలో విద్యార్థులు రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, సరిత, పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్ రావు, ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్లు నాగేందర్, నాగేశ్వర్‌రావు, డీన్ విజయ్‌కృష్ణ, ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ వీరస్వామి, రమేష్, సీపీఎం నాయకుడు నగేష్ ఉపాధ్యాయులు ఉన్నారు.

మహిళలకు రుణాల చెక్కులు పంపిణీ



నేరేడుచర్ల : మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 22 స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు రూ.2.60 కోట్లు విలువైన రుణాల చెక్కులను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ పంపిణీ చేశారు. ముందుగా పట్టణంలో మున్సిపల్ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలు ఇంజమూరి ఎల్లమ్మను సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు చిన వెంకట్‌రెడ్డి, నాగయ్య, సరిత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం



శబరికి వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయంతో పాటు రామాలయంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయంలో పూజారి నరమనేని రామారావు గురుస్వామి, రామాలయంలో తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి మాలధారులకు ఇరుముడి కట్టారు. అనంతరం మాలధారులు శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

'న్యాస్'కు రెడీ

- నేడు 3,6,9 తరగతుల విద్యార్థులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే
- 2067 మంది విద్యార్థులకు పరీక్ష
- ఇప్పటికే మోడల్ టెస్టులు నిర్వహించిన ఎస్‌సీఈఆర్‌టీ



న్యాస్‌కు ఎంపిక చేసిన పాఠశాలలు, విద్యార్థులు

తరగతి	పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
3వ	36	980
6వ	30	870
9వ	35	1000

సూర్యాపేటటౌన్ : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు కేంద్ర మానవవనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(న్యాస్)కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 3, 6, 9 తరగతులకు చెందిన ఎంపిక చేసిన విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించనున్నారు. ఇప్పటికే మోడల్ టెస్టులు నిర్వహించి విద్యార్థులను పరీక్షకు సిద్ధం చేశారు.

2,067 మంది విద్యార్థులకు..

న్యాస్ కోసం జిల్లాలో 101 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 2,067 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. పరీక్ష నిర్వహించే మూడు తరగతులకు పేపర్లు వేరువేరుగా ఉంటాయి. పరీక్ష పేపర్ కూడా వివిధ కోడింగ్‌ల లో ఏ, బీ, సీ, డీలుగా విభజించి ఉంటుంది.

ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ

జిల్లాలో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, సైన్స్, సాంఘిక శాస్త్రం, గణితం సబ్జెక్టుల్లో బుధవారం పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటుంది. విద్యార్థులను పరీక్షకు ఎలా తయారు చేయాలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఇందుకోసం జిల్లా విద్యాధికారి, జిల్లా స్థాయి అధికారులు, అకడమిక్ అధికారులు న్యాస్‌పై రోజు వారీగా పాఠశాలలను సందర్శించి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు.

వందశాతం హాజరు కావాలి

ఎంపిక చేసిన విద్యార్థులకు ఉదయం 10.30గంటలకు సర్వే నిర్వహించాలి. శాంపిల్ పాఠశాలల హెచ్‌ఎంలు 3, 6, 9 తరగతుల విద్యార్థుల పేరు, వయసు, ఎత్తు ఫీట్లలో, బరువు, సామాజిక వర్గం, ప్రత్యేక అవసరాలు గల పిల్లల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకొని ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌కు సమర్పించాలి. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు 100 శాతం ఉండాలి. 4వ తేదీన శాంపిల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఏ రకమైన సెలవు కూడా మంజూరు చేయకూడదు. ఎస్‌సీఈఆర్‌టీ పంపించిన జాబితాలో ఉన్న మీడియం ప్రకారమే ప్రశ్నాపత్రాల సరఫరా ఉంటుంది. బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో ఓఎంఆర్ షీట్‌లో బబ్లింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ విషయాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు గుర్తించుకోవాలి.

– అశోక్, డీఈఓ

పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ : విధుల్లో పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్‌లలో 31 మంది కొత్త కానిస్టేబుళ్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సీఐ కార్యాలయంలో నూతన కానిస్టేబుళ్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కానిస్టేబుళ్లకు విధుల గురించి వివరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో ఎలా మెలగాలో తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలి, శాంతి భద్రతలు ఎలా కాపాడాలనే విషయాలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీస్ స్టేషన్‌కు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య, సర్కిల్‌లోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

గరిడేపల్లి : టీబీ సర్వేతో పాటు అల్బెండజోల్ మాత్రల పంపిణీకి సంబంధించి ఆశా వర్కర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ కోరారు. ఈమేరకు మంగళవారం ఆశా వర్కర్లతో కలిసి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ .26వేలు ఇవ్వాలన్నారు. ఉమ, లక్ష్మి, కోటేశ్వరమ్మ, అంజమ్మ, ధనలక్ష్మి, జయమ్మ, సుధా, భద్రమ్మ పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ

చిలుకూరు : రైతులు భూసార పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. మంగళవారం చిలుకూరు గ్రామంలోని వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఏఈఓ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లోని మట్టి నమూనాలను వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి భూసార లోపాలను తెలియజేస్తామని తెలిపారు. ఏఈఓ చంద్రశేఖర్, శిరీష, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఏం సాధించిందని విజయోత్సవాలు?



బీసీ గురుకులంలో భోజనాన్ని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌వీ నాయకులు

నేరేడుచర్ల : కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో ఏం సాధించిందని విజయోత్సవాలు జరుపుకుంటుందని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జ్ సిగ వెంకటేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేరేడుచర్లలో బీసీ గురుకుల పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, నాణ్యమైన భోజనం అందించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పురుగుల అన్నం, నీళ్ల చారు తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, సందీప్, శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, చిత్తలూరి సైదులు, సాయి, రాపోలు నవీన్, నాగరాజు, రాజేష్, సుందరయ్య, పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల నిరసన



ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు

మఠంపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ఖండిస్తూ మఠంపల్లి మండల సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) ఉద్యోగులు మంగళవారం భోజన విరామ సమయంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వీరస్వామి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బి.బాబు, మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఉద్యోగ సంఘం నాయకులు మోతీలాల్, బి.వెంకటేశ్వర్లు, మౌనిక, ఎంఎస్ కోఆర్డినేటర్ బి.బాబు, సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం



మానవహారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు

కోదాడ : మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ తీసి రంగా థియేటర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీలో పని చేస్తున్న కమాటీలకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ

హుజూర్‌నగర్ : ప్రజాపాలన విజయోత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో విద్యార్థులతో కలిసి వారు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

నేరేడుచర్ల : రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలంగాణ రజక సేవా సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్మరాజు లక్ష్మయ్య అన్నారు. మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో రజక సేవా సంఘం నూతన మండల కమిటీ సభ్యులకు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు పగిడిమర్రి అచ్చయ్య, ప్రధాన కార్యదర్శి చిలకరాజు సతీష్, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, కోశాధికారి చిలకరాజు జానయ్య తదితరులు ఉన్నారు.

వైకల్యం శరీరానికే.. మనసుకు కాదు



హుజూర్‌నగర్ : చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ సైదానాయక్



కోదాడరూరల్ : అశోక్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న దివ్యాంగులు



కోదాడ : దివ్యాంగ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, తదితరులు

హుజూర్‌నగర్ : చిన్నారులలో వైకల్యం వారి శరీరానికే కాని మనసుకు కాదని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఎంఎన్ఓ, కాంప్లెక్స్ హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి, పీఎస్ హెచ్‌ఎం సుహాసిని, ఫిజియోథెరపిస్ట్ మీరా, ఐఈఆర్‌పీలు పెండెం శ్రీనివాస్, గోవింద్, సీఆర్‌పీ సైదులు, ఎస్.సైదులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అనాథ ఆశ్రమంలో..

కోదాడరూరల్ : మండల పరిధిలోని అశోక్‌నగర్‌లో గల మానసిక దివ్యాంగుల అనాథ ఆశ్రమంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి ఆశ్రమ నిర్వాహకుడు జగన్‌మోహన్ రావు కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.

దివ్యాంగ బాలబాలికలకు ఆటల పోటీలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు : మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భవితా కేంద్రంలోని దివ్యాంగులకు ఆట, పాటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ గురవయ్య బహుమతులు అందజేసి మాట్లాడారు. చిలుకూరు భవిత సెంటర్‌లో అందించే ఫిజియోథెరపీ సేవలకు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిత సెంటర్ టీచర్లు సుమలత, పద్మా, తేజ పాల్గొన్నారు.

దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు

మునగాల : సమాజంలో దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి ఎంఈఓ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హరిజన కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఆర్.అరుణ్‌కుమార్, ఐఈఆర్‌పీలు కవిత, శ్రీదేవి, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, ఎల్‌డీఓ ప్రసాద్, మెసెంజర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదరించాలి

గరిడేపల్లి : సమాజంలో దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా ఆదరించాలని ఎంఈఓ చత్రునాయక్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని మండల రీసోర్స్ భవనంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. అనంతరం దివ్యాంగుడు గుర్రం నరేష్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్ అవంతిక, ఉపాధ్యాయులు సురేష్‌రెడ్డి, మణి, సీఆర్పీ ఆర్.రామకృష్ణ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

అనంతగిరి : మండలంలోని భవితా కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతగిరి, గోండ్రియాల దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు తహసీల్దార్ కె.హిమబిందు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ సుష్మ, ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు, హెచ్‌ఎం సలీమా, బాలాజీ, భవితా పాఠశాల ఉపాధ్యాయులు మమత, ఓంకారమ్మ, సీఆర్‌పీలు వెంకటరమణ, హైమావతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బృందావనపురంలో..

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో గల భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.భద్రారెడ్డి, ఉపాధ్యాయుడు ఎం.సురేష్, ఐఈఆర్‌టీ బి.సరళకుమారి, ఆయా బి.ఉమ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎస్.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చింతలపాలెం మండలంలోని దొండపాడులో గల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. హెచ్‌ఎం శ్రీనివాసచారి, ఐఈఆర్‌పీ నర్సింహారావు, అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులు, పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ అంతిరెడ్డి కేక్ కట్ చేశారు. నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బాలుర పాఠశాలలో..

కోదాడ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని దివ్యాంగులైన ఉపాధ్యాయులను ఎంఈఓ సలీం షరీఫ్ సన్మానించి మాట్లాడారు. ఓ విద్యార్థికి వినికిడి యంత్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మార్కెండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఖాజా పాల్గొన్నారు.



అనంతగిరి : దివ్యాంగ విద్యార్థులతో తహసీల్దార్ హిమబిందు, తదితరులు



నడిగూడెం : బృందావనపురంలో..



హుజూర్‌నగర్ : దొండపాడులో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్



చిలుకూరులో ..



మునగాలలో..



గరిడేపల్లిలో..

మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారికి నివాళి



నేరేడుచర్ల : శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మఠంపల్లి: శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కార్పెంటర్స్ యూనియన్ నాయకులు

నేరేడుచర్ల : తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని మంగళవారం నేరేడుచర్ల పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, కౌన్సిలరు తాళ్లూరి సాయి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, శ్రీనివాస్, నవీన్‌కుమార్, సుందరయ్య, పిచ్చిరెడ్డి,తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని మంగళవారం మండల కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జనార్ధనాచారి, వంశీకృష్ణాచారి, నాయకులు మధుచారి, వీరాచారి, నాగబ్రహ్మాచారి, వీరబ్రహ్మం, ప్రసాద్, క్రాంతి, కోటాచారి, సైదాచారి, బాబు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడలో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఏర్నేని బాబు, పార సీతయ్య, ఉద్యమకారులు రాయపుడి వెంకటనారాయణ, రేపూరి వెంకటాచారి, పాలూరి సత్యనారాయణ, పంది తిరపయ్య, బగ్దాద్, అనిల్, నరసింహాచారి, శ్రీనివాసచారి తదితరులు ఉన్నారు.

శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రీకాంతాచారి చేసిన త్యాగం మరువలేనిదని బీఆర్‌ఎస్ నాయకుడు పైడిమర్రి సత్యబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.నయీం అన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో గల విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మామిడి రామారావు, మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, గోపాల్, సుందర్‌బాబు, ఇమ్రాన్‌ఖాన్, మల్లయ్యగౌడ్, వెంకట్ తదితరులు ఉన్నారు.



కోదాడరూరల్ : శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు



కోదాడరూరల్ : విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

నేడు ఆర్టీసీ డీపోల ఎదుట ధర్నా

నేరేడుచర్ల : రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్యను తగ్గించడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లాలోని ఆర్టీసీ డీపోల ఎదుట ఈ నెల 4వ తేదీన నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ హుజూర్‌నగర్, కోదాడ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, సందే సత్తమ్మ, అంబటి భిక్షం, తాళ్లూరు రంగయ్య, దేవయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

మునగాల : డీలర్లు రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని వ్యవసాయ శాఖ కోదాడ డివిజన్ సహాయ సంచాలకుడు డి.ఎల్లయ్య కోరారు. మంగళవారం మునగాల మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని రికార్డులు, స్టాక్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులకు విధిగా బిల్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యసాయ అధికారి బుంగా రాజు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి దాతల సహకారం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా కల్యాణ మండపం నిర్మాణానికి నడిగూడెంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానికులు దేవరంగుల వీరభద్రయ్య, పద్మ, దేవరంగుల నరహరి, సావిత్రమ్మ దంపతులు 50 సిమెంట్ బస్తాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండా వెంకట సత్యనారాయణ గుప్త, భోనగిరి ఉపేందర్, వందనపు సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు

గరిడేపల్లి : మండలంలోని పాత అప్పన్నపేట గ్రామంలో గల శ్రీలక్ష్మి పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో దొంతిరెడ్డి నాగిరెడ్డి రూ. 50 వేలతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిని మంగళవారం గ్రామస్తులు సన్మానించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన గుండు పూలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి రూ.60వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్‌కే చాంద్‌మియా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంతగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.